


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం




•సంపుటి : 4 •సంచిక : 258 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 15 అక్టోబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# విపక్షాలకు రేవంత్ చెక్..
# ఏం చేయబోతున్నారంటే..?



**అక్షరవిజేత,తెలంగాణ :** హైడ్రా విషయంలో విపక్షాలు చేస్తున్న విమర్శలకు చెక్ పెట్టేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం అయ్యారా..? రేవంత్ తన ప్లాన్‌తో బీఆర్ఎస్, బీజేపీ నేతలకు దిమ్మతిరిగే షాక్ ఇవ్వబోతున్నారా..? ప్రభుత్వ వర్గాల నుంచి అవుననే సమాధానాలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా వరదల బారి నుంచి భాగ్యనగరాన్ని కాపాడేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకొచ్చారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ కట్టడాలను కూల్చి.. వరద బారి నుంచి ఇబ్బందులు తప్పించాలని అనుకున్నారు. అయితే.. ముఖ్యమంత్రి ఉద్దేశం మంచిదే అయినప్పటికీ ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని అధికార పార్టీ నేతలు అంటున్నారు. అటు మూసీ సుందరీకరణ కూడా బీఆర్ఎస్ హయాంలోనే ప్లాన్ సిద్ధం చేశారని, కానీ ఇప్పుడు అక్కడి ప్రజలను రెచ్చగొడుతున్నారని అభిప్రాయపడ్డారు.

మూసీ నిర్వాసితులు ఇప్పటికే తమ ఇళ్లన ఖాళీ చేసి వెళ్లిపోగా.. మరికొందరు మాత్రం వెళ్లిపోమంటూ చెబుతున్నారు. దీంతో వీరికి బీఆర్ఎస్, బీజేపీలు సపోర్టుగా నిలిచాయి. ఇప్పటికే వారి ఇళ్ల వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు. పూర్తిస్థాయి మద్దతు కూడా తెలిపారు.

ఈ క్రమంలో విపక్షాలకు చెక్ పెట్టేందుకు రేవంత్ భారీ ప్లాన్ వేశారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని చెరువులను కబ్జా చేసిన లీడర్ల జాబితాను తయారు చేశారు. కబ్జాలకు పాల్పడి వెంచర్లు, ఫాంహౌజ్‌లు విల్లాలు నిర్మించిన నేతల జాబితాను వెల్లడించేందుకు సిద్ధం అయినట్లుగా సమాచారం. ఈ జాబితాలో కొందరు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీమంత్రుల పేర్లు కూడా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అందులో భాగంగానే ఏయే చెరువులు ఎప్పుడు నిర్మాణం జరిగాయి.. వాటిని కబ్జా చేసింది ఎవరు..? అందులో వెలసిన కట్టడం ఏంటి..? అని వివరాలను బహిర్గతం చేయబోతున్నారని తెలుస్తోంది.

ఓఆర్ఆర్ లోపల 2014 నుంచి 171 చెరువులు కబ్జాకు గురైనట్లు ఇప్పటికే ప్రభుత్వం గుర్తించింది. వాటిలో 44 చెరువులు పూర్తిగా కనుమరుగైనట్లు గుర్తించింది. మరో 127 పాక్షికంగా ఆక్రమణకు గురైనట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల వెల్లడించారు. ఈ క్రమంలో ఏయే చెరువులను ఎవరు కబ్జా చేశారు? ఏ వ్యక్తి పేరుతో వెంచర్‌కు అనుమతి తీసుకున్నారు.? ఎవరి పేరుతో నిర్మాణాల కోసం దరఖాస్తు చేశారు..? అనే వివరాలను సేకరించింది. రెవెన్యూ, ఇరిగేషన్, హెచ్ఎండీఏ, పంచాయతీ రాజ్, జీహెచ్ఎంసీ, ఫైర్ సేఫ్టీ విభాగాల వద్ద ఉన్న ఆధారాలతో ఆక్రమణదారుల పూర్తివివరాలను సేకరించినట్లు సమాచారం.

కబ్జాదారుల్లో రియల్టర్లు, బడా నేతలు, వ్యాపార వేత్తలు ఉన్నారని సమాచారం. దాంతో వారు గత ప్రభుత్వం హయాంలో పలుకుబడిని వినియోగించి దొంగ పత్రాలు సృష్టించినట్లు ప్రచారం జరుగుతోంది. తప్పుడు డాక్యుమెంట్లతో వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

హైడ్రా, మూసీ అంశాలపై విపక్షాలు ఆందోళనలకు దిగాయి. మూసీ సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ అవినీతికి పాల్పడేందుకు సిద్ధమైట్లు ఆరోపణలు చేశారు. దాంతో అధికార పార్టీ నేతలు మరో రకంగా కౌంటర్‌కు దిగుతున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని చెరువులను ఆక్రమించి వెలసిన నిర్మాణాల్లో బీఆర్ఎస్ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. అందుకే వారు మాటల ద్వారా అటాక్ చేస్తున్నారని అంటున్నారు. అందుకే.. వారందరి లెక్కలు తీసి వారికి చెక్ పెట్టేందుకు రేవంత్ ఇప్పటికే జాబితా సిద్ధం చేశారన్న ప్రచారం వినిపిస్తోంది. త్వరలోనే ఆ లిస్టును విడుదల చేయనున్నట్లు సమాచారం.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు



**అక్షరవిజేత,తరిగొప్పుల:** రోడ్డు ప్రమాదంలో తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన యువకుడికి తీవ్రగాయాలయిన సంఘటన సోమవారం కొర్రతండా–గానుగుపహాడ్ గ్రామాల మధ్య జనగామ, హుస్నాబాద్ రహదారిపై చోటుచేసుకుంది.
తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన గాగిళ్ల భిక్షపతి (25) తన వ్యక్తిగత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై జనగామకు వెళ్తున్న క్రమంలో గానుగుపహాడ్ స్టేజి వద్ద ముందు వరి దాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ను వెనుకనుండి ఢీకొట్టాడంతో గాగిళ్ల భిక్షపతికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు 108 కు సమాచారం అందించగా జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి అనంతరం అక్కడకు చేరుకున్న కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాదుకు తరలించారు.

## తరిగొప్పులకు సబ్ పోస్టాఫీసు ఏర్పాటు చేయాలి

**- ఎంపీని కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ సింగిల్ విండో చైర్మన్ అర్జుల సుధాకర్‌రెడ్డి**





**అక్షరవిజేత,తరిగొప్పుల:** తరిగొప్పుల మండలంకు సబ్ పోస్టాఫీసు ఏర్పాటు చేయాలనీ భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని సింగిల్ విండో మాజీ చైర్మన్ అర్జుల సుధాకర్ రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో సబ్ పోస్టాఫీసు ఏర్పాటు చేయాల్సిందిగా ఎంపీని కోరారు. అనంతరం ఇట్టి విషయమై చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ ను కలసి మండలంలో పోస్ట్ ఆఫీస్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న తీరునీ వర్ణించగా చీఫ్ పోస్టు మాస్టర్ జనరల్ స్పందించి పని వేళల పై విచారణ చెప్పట్టి ఎర్పాటు చేస్తామని సానుకూలంగా స్పందించారు.

## మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన పిట్లం ప్రెస్ క్లబ్ సభ్యులు



**అక్షర విజేత పిట్లం.** పిట్లం: జుక్కల్ నియోజకవర్గం బిచ్కుందలో మాజీ ఎమ్మెల్యే జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అలయ్ బలయ్ కార్యక్రమంలో భాగంగా పిట్లం మండల ప్రెస్ క్లబ్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లోక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు భూమయ్య, కార్యదర్శి వడ్ల రవి, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాక్షి బాబా, కోశాధికారి అన్ను సాబ్, ముఖ్య సలహాదారులు కుమ్మరి యాదగిరి, ప్రవీణ్, మాజీ ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ సభ్య లు సాయిలు మునీర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఎ)నుండి (ఎఫ్ ) మరియు 22 (2) (ఎ) & ( బి), & 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నో ఎక్స ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం 15 తారీకు-10-నెల ఉదయం 6:00 నుండి 30- తారీకు 10 - నెల ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు , ర్యాలీలు, రాస్తారోకోలు.సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు15-తారీకు10-నెల ఉదయం 6 గంటల నుండి 30 తారీకు-10-నెల ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుంది.సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డి బి (ఎ), 45 డిబి (ఎ), 65 డిబి (ఎ),30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, రెగ్యులేషన్ %ు% కంట్రోల్ రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగింది. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి అధికారుల అనుమతి పొందాలని సూచించారు.పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బి ఎన్ ఎస్, సెక్షన్ 70(ఎ), 70(బి) 70 సి,76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# ఘనంగా దుర్గా మాత శోభయాత్ర

### -గోనెమ్మ బస్తీ లో ఘనంగా దుర్గామాత నిమర్జనం



**అక్షర విజేత పటాన్చెరువు** శ్రీ దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని పఠాన్ చేరు పరిధిలోని గోనెమ్మ బస్తీ లోని గోనెమ్మ యూత్ అసోసియేషన్ ఆధర్వము లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాల్లో పూజలు అందుకున్న దుర్గామాత నిమజ్జన కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలచే కోలాటాలు, యువకుల నృత్యాలతో శోభాయాత్ర ఘనంగా సాగింది. ఈ సందర్భంగా బస్తీ వాసులు మాట్లాడుతూ, అమ్మవారి చల్లని కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలత ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాయికాడి విజయ్,గుండమొల్లరాజు,యూత్ ప్రెసిడెంట్ నాయికోటి భూపాల్,పోచారంమనోజ్ కుమార్ పల్లాటి సాయి, నర్సింగ్ రావు, మన్నే మహేష్, వెంకటేష్,మైలారంరాజు లక్ష్మన్, మేకలదత్తు, హరీష్ తది తరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరనిలోటు



**- జైల్లో సరైన వైద్యం అందించకుండా కేంద్రమే సాయిబాబాను హత్య చేసింది.**

**- సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు.**

**అక్షరవిజేత, కరీంనగర్ :** అణగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాధిపతి సాయిబాబా అని ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానికి తీరని లోటని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు

పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయి బాబా మృతిపై సోమవారం వారు స్పందిస్తూ సాయిబాబాది సాధారణ మృతికాదని కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు 90శాతం అంగవైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటుగా ముద్రవేసి ఉపా చట్టం క్రింద ఏండ్ల తరబడి జైల్లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని అందువల్లే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతిచెందారన్నారు జైల్లో ఉన్న సమయంలో వారి మాతృమూర్తి మరణించిన అంత్యక్రియలకు కూడా హాజరు కావడానికి బెయిలు ఇవ్వకుండా ఎన్డీఏ ప్రభుత్వం నిరాకరించిందని పేర్కొన్నారు నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయిబాబా 90శాతం అంగవైకల్యం కలిగిన వికలాంగత శరీరానికి కాదని మనసుకు కాదని భావించి ఉన్నత చదువులు చదివి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఇంగ్లీష్ చాలా సంవత్సరాల పాటు బోధించారని ఒక మేధావిగా రచయితగా మానవహక్కుల కార్యకర్తగా ఉద్యమకారుడిగా అంకిత భావంతో పని చేశారని కొని యాడారు పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాయిబాబా పోరాడాడని వికలాంగులకు దళితులకు, గిరిజనులకు వెనుకబడిన వర్గాలకు అండగా వారి హక్కుల కోసం పోరాడిన సాయిబాబా మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటని ఆయన మృతిపట్ల సంతాపాన్ని కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు కృషి చేయాలని అదే ఆయనకు నిజమైన నివాళి కాగలదన్నారు సాయిబాబా పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయం అన్నారు.

# స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయండి: కలెక్టర్



**అక్షర విజేత, కరీంనగర్ :** స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం స్మార్ట్ సిటీలో భాగంగా జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా చేపట్టిన జంక్షన్ నిర్మాణ పనులను అంబేద్కర్ స్టేడియంలో నిర్మించిన కాంప్లెక్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు స్మార్ట్ సిటీ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి చేయించాలన్నారు నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని అధికారులను ఆదేశించారు

ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు వారి వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయ్ నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్ మున్సిపల్ అధికారులు ఉన్నారు.

# సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్. వాసుదేవరావు



**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన యస్.వాసుదేవరావు, సోమవారం రోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్.ని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అభినందించి.శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.

మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ హెల్మెట్ వినియోగము త్రిబుల్ రైడింగ్ తదితర అంశాల గురించి వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# మాజీ జెడ్పిటిసి మృతదేహానికి నివాళులు అర్పించిన మాజీ మంత్రి మరియు మాజీ ఎమ్మెల్యే...





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండల తాజా మాజీ జడ్పిటిసి విజయరామరాజు మృతదేహానికి వారి స్వగ్రామము మల్కాపూర్ లో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యాన్ని చెప్పి మీకు అన్ని విధాలుగా టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపిన గౌరవ మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

విజయరామరాజు ఉద్యమ సమయం నుంచి టిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెంటే ఉన్నారని ఆయన పార్టీకి ఎనలేని సేవలు అందించాలని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. వారు మన నుంచి దూరమయ్యారంటేని చాలా బాధగా ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు , ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి , శేరి సుభాష్ రెడ్డి మాజి రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ బిక్షపతి. డీసీఎంఎస్సి చైర్మన్ శివకుమార్ . బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు ఉన్నారు..

# బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుని పరామర్శించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ



**అక్షర విజేత సిద్దిపేట** సోమవారం రోజు ఉదయం బూరుగుపల్లి గ్రామ అధ్యక్షులు సడిమేల బాలయ్య యాక్సిడెంట్ జరిగిన విషయం తెలుసుకొని సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న సమస్యలు ఎస్సీ కమిటీ హాల్, బీసీ కమిటీ హాల్, సిసి రోడ్లు, డ్రైనేజీ మరియు కల్వర్టు సమస్యలు హరికృష్ణ దృష్టికి తీసుకురాగా హరికృష్ణ గ్రామంలో వున్న సమస్యలు ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ వద్దకు తీసుకెళ్లి గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, బోదాసు యాదగిరి, సందీప్, పల్లపు రాజు, దున్నపోతుల స్వామి, పల్లపు వినోద్, యాద గౌడ్, బందేల కనకయ్య,ఈ కార్యక్రమంలో సిద్దిపేట మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి సలీం, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, అజ్మత్, చోటా అజ్మత్, తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన: జీవిఆర్



అక్షరవిజేత, మానకొండూర్ మానకొండూరు మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జడల రవి కుటుంబ సభ్యులను కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పరామర్శించారు
రవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబాన్ని ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు వీరితోపాటు మానకొండూర్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ గడ్డం సంపత్ పిండి సందీప్ కొమ్ము రవి తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు



అక్షర విజేత చిలకలూరిపేట భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు తిరిగి నియమితుల య్యారు. గత ఐదేళ్లుగా ఆయన నోటరీగా ఉన్న విషయం విదితమే. వీరి పనితీరును పరిగణలోకి తీసుకుని భారత ప్రభుత్వం మరో ఐదేళ్లపాటు ఆయనని నియమించింది. వీరు 2029 అక్టోబర్ వరకు నోటరీగా వుంటారు. చిట్టిబాబు గతంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా పనిచేసారు. ప్రస్తుతం పలు బ్యాంకులకు న్యాయ సలహాదారునిగా పనిచేస్తున్నారు. వీరిని భారత ప్రభుత్వం నోటరీగా తిరిగి నియమించడం పట్ల పలువురు స్థానిక న్యాయవాధులు అభినందించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ పేదలకు న్యాయ సహాయం అందించటంతో పాటు నోటరీగా సేవలను అందించే అవకాశం రావడం అదృష్టం అన్నారు.

# పాఠశాలకు మల్టీఫంక్షన్ ప్రింటర్ మరియు మైకుసెట్ వితరణ



అక్షర విజేత ఎడ్లపాడు ఎడ్లపాడు మండల పరిధిలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఇటీవల పదవీవిరమణ చేసిన వ్యాయమోపాధ్యాయులు కాటూరి కృష్ణన్ మరియు వారి ధర్మపత్ని రాజేశ్వరి పాఠశాలకు రూ.30,000 (అక్షరాల ముప్పైవేలు) విలువ కలిగిన "మల్టీఫంక్షన్ ప్రింటర్" మరియు "మైకుసెట్" ను బహుమతిగా అందజేసినారు. పాఠశాలకు అవసరమైన ఉపకరణాలను అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకటాద్రినాయుడు, గ్రామ పెద్దలు పావులూరి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పుల్లగూర ప్రభావతి,ఎలికా రాఘవులు,పాపసాని రాజేశ్వరి,పావులూరి పిచ్చియ్య,పావులూరి చంద్రశేఖర్,పుల్లగూర రాజేష్ పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ మరియు ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలియజేసారు.

# అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పది

**-రాయలం తోట వారి సెంటర్ నందు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వారిచే అమ్మా వారి ఆఖండ అన్న సమారాధన...**



అక్షరవిజేత,భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవ రం రెండవ పట్టణ పరిధిలో గల రాయలం తోట వారి సెంటర్ నందు శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వారిచే దేవి నవరాత్రులో భాగంగా అమ్మా వారి అఖండ అన్న సమారాధన నిర్వహించటం జరిగింది. ఆలయ ప్రధానార్చకులు ఆర్.సోమ సుందరం పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్ర మానికి వేలాదిమంది భక్తులు పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. కార్య క్రమం లో తోట.నాగు ,చిని మిల్లి. శేషు, నారా. నరార్యనా రాయణ, తోట శ్రీనివాస్ ,తోట మాణిక్యా లరావు ,గంట వీర రాఘవులు ,కౌరు.పాండు రంగారావు, కమిటీ సభ్యులు ,కూటమి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లకు ముహూర్తం ఖరారు

**-మొగుళ్ళపల్లిలో ఆదర్శ ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యుల ఎంపిక**

అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయ ఆదేశానుసారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేతృత్వంలో మొగుళ్ళపల్లిలో ఇందిరమ్మ ఆదర్శ గ్రామ కమిటీల ఎంపిక నియామకమైంది. దీంతో మొగుళ్ళపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికకు ముహూర్తం ఖరారైంది. కాగా నూతనంగా ఎంపికైన ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు ప్రజల ఆదేశానుసారం మొగుళ్ళపల్లిలో గ్రామసభ ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదలందరినీ గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను ఎంపిక చేస్తారు. ఈ క్రమంలో అర్హత కలిగిన నిస్వార్ధ సేవకులు ఇంద్రమ్మ గ్రామ కమిటీకి సభ్యులుగా ఎన్నికయ్యారు. గ్రామ కమిటీలో ఎంపికైన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, గౌరవ అధ్యక్షులు పడిదల ప్రకాష్ రావు మరియు క్యాతరాజు విజయ, మోరే రమాదేవి, బండారి కొంరయ్యలను నియమించినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రకటించారు. ఈ నియామకంతో గ్రామంలో ఉన్నటువంటి నిరుపేదల బతుకులు మారుతాయని ఆయన ఆశాభావం తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్**



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చి అందించిన ప్రజా వినతులు, ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సమస్థలు )సుదీర్, ఏవో కరీనా ఖాతుం,సెక్షన్ సూపర్ డెంట్ సంధ్య,డిప్యూటీ తహసిల్ దార్ దీపక్ జాన్సన్లతో కలిసి స్వీకరించారు.సోమవారం ప్రజావాణిలో మొత్తం (55) దరఖాస్తులు రాగా, భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో సత్వరమే పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

**- విద్యార్థులు చదువు నష్టపోకుండా ప్రభుత్వం చొరవ చూపాలి**

**- యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన**




అక్షర విజేత మరిపెడ:- పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ ప్రీపీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్ కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన పత్రికా ప్రకటన ద్వారా వారు తెలిపారు. మా ప్రభుత్వం స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే అనేకమంది ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని యజమాన్యాలు ఆత్మహత్యలు సైతం చేసుకున్నాయని తెలిపారు విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల కోసం ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయట్లే అని ప్రశ్నించారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు అలాగే యజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి విద్యార్థులు చదివి నష్టపోకుండా తరగతులు నిర్వహించే విధంగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు మండల అధ్యక్షులు సుజిత్ సురేష్ ప్రణయ్ స్వప్న లహరి ప్రియాంక ఉమా సంధ్య కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# బాలత్రిపుర సుందరి దేవి గ్రామోత్సవాన్ని ప్రారంభించిన గ్రంధి రవితేజ



అక్షరవిజేత,భీమవరం భీమవరం మెంటేవారి తోటలో ని శ్రీవిజయ కనకదుర్గ శ్రీచక్ర సహిత బాల త్రిపుర సుందరి దేవి దేవస్థానంలోని దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారి గ్రామోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కుమారుడు గ్రంధి రవితేజ ప్రారంభించారు. ముందుగా వేద మంత్రాలతో సంప్రదాయబద్ధంగా అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ పర్యవేక్షణలో అర్చకులు మహిళ భక్తులచే కుంకుమ పూజలును నిర్వహించారు. అనంతరం గరగాల నృత్యాలు, డప్పుల వాయిద్యాలతో ప్రత్యేకంగా అలంకరణ చేసిన వాహనంపై అమ్మవారిని ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి హనుమాన్, సమతం తాతాజీ, మద్దాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హరీషన్నను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన యువనాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్.



అక్షర విజేత పటాన్చెరువు బీఆర్ఎస్ యువ నాయకుడు, MDR% ఫౌండేషన్ కో -ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిశారు. జమ్మి పెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపారు. నీకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని, ఇలాగే కష్టపడుతూ ముందుకు సాగాలని, తాత, తండ్రి పేరు నిలబెట్టాలని, అన్నింటా విజయం సాధించాలని హరీష్ రావు గారు దీవించారు.

## సబ్ స్టేషన్ లైన్ మెన్ గా పాషా బాధ్యతలు స్వీకరణ



**అక్షర విజేత మరిపెడ:-** మరిపెడ సబ్ స్టేషన్ లైన్ మెన్ గా పాషా బాధ్యతలు స్వీకరించారు. తొర్రూర్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాషా బదిలీ పై మరిపెడ సబ్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు.సోమవారం ఏఈ పావని కి జైనింగ్ ఆర్డర్ కాపీ అందజేశారు. ఆయన వెంట ఐ ఎన్ టి యూ సి డివిజన్ కార్యదర్శి వీరసోములు,స్వామి,రెడ్డి, రాష్ట్ర నాయకులు సికిందర్, సైదులు, మరిపెడ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**అక్షరవిజేత,భీమవరం :** అన్ని దానల కెల్లా అన్నదానం గొప్పదని, దైవ కార్యక్రమంలో అన్నదానం చేయడం భగవంతుడు మెచ్చే కార్యక్రమమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. దేవి శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంలో అన్న సమారాధన నిర్వహించారు. అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. ముందుగా మహా నివేదన నిర్వహించారు. అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 3000 మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి బుద్దా మహాలక్ష్మి నగేష్, ఆలయ మాజీ చైర్మన్ కారుమూరి సత్యనారాయణ మూర్తి, మాజీ ట్రస్ట్ సభ్యులు లంకి శ్రీనివాస్, ముచ్చకర్ల శివ, రామాయణం శ్రీనివాస్, ఆకుల కృష్ణ, కొప్పినిడి శ్రీనివాస్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## 23న భీమవరంలో రెబల్ స్టార్ ప్రభాస్ బర్తడే స్పెషల్...

## రెబెల్ స్టార్స్ సెలబ్రెటీ షో...

### -పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



**అక్షరవిజేత,భీమవరం :** రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సంధర్భంగా ఈనెల 23న రెబెల్ స్టార్స్ సెలబ్రెటీ షో, పలు సేవా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెబెల్ స్టార్స్ సెలబ్రెటీ షో పోస్టర్, బ్యానర్ ను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించి మాట్లాడారు. అభిమానులు సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. నిర్వాహకులు జబర్దస్త్ ప్రకాష్, ప్రసన్న సాహో మాట్లాడుతూ ఈనెల 23న భీమవరం కొడవల్లి రోడ్డులో రెబెల్ స్టార్ సెలబ్రెటీ షో, బ్లడ్ బ్యాంక్ లతోపాటు పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, రెబెల్ స్టార్స్ సెలబ్రెటీ షో కు జబర్దస్త్ నుంచి నటులు, డి షో, డిజె లెజర్, బాడి బిల్డింగ్, లైవ్ సింగింగ్, ప్యాషన్ షో లతో పాటు పలు వినోద కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, యిర్రింకి సూర్యారావు, విజ్జురోతి రాఘవులు, చంటి, రమేష్, గణేష్, సాయి, అభి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనిక్ బ్యూటి సెలూన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

**అక్షరవిజేత,భీమవరం :** అభివృద్ధి చెందుతున్న. భీమవ రం పట్టణంలో సరికొత్త పరిశ్ర మలు నూతన షోరూమ్స్ అందుబాటులోకి వస్తున్నా యని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజి బాబు) అన్నారు. భీమవరం ఎస్ఆర్ కేఆర్ కళాశాల సమీపంలో నూతన అనిక్ బ్యూటి సెలూన్ ను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. నేటి తరం యువత అందానికి ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ట్రెండ్ ఫాలోవుతున్నారని అన్నారు. భీమవరం పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఇటువంటి రావడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు బండి లక్ష్మణ్ కుమార్, సమయమంతుల పాండురంగ గుప్తా, కనగర్ల సతీష్ మాట్లాడుతూ ఈ అనిక్ సెలూన్ లో మహిళలను పురుషులను అందంగా తీర్చిదిద్దేలా కొత్త టెక్నాలజీ హంగులతో రూపొందించిన సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో కారుమూరి సత్యనారయణ మూర్తి, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...



**అక్షరవిజేత,భీమవరం :** ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో మ్యాక్సీ వహిజాయ్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి, గన్నాబత్తుల తులసమ్మ పెదతాత కళ్యాణ మండపం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్సలు చేయించుకోవాలని, అనుభవజ్ఞులైన డాక్టర్ల అందుబాటులో ఉన్నారని, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రీకృష్ణదేవరాయ సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు కాగిత వీర మహంకాళిరావు, మెంటే పార్ధసారధి మాట్లాడూతూ కంటి సమస్యలతో బాధపడుతున్నవారికీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికీ ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స కూడా అందిస్తున్నారని, కాళ్ళ అద్దాలను కూడా అందిస్తున్నామని అన్నారు. అనంతరం 200 మందికి కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో రామాయణం రమేష్ బాబు, కె శ్రీరాములు, చెరుకువాడ రంగసాయి, సమాతం సత్యనారయణ, బండి సత్యనారాయణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, ఆకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరికి సన్నాలకు 500 బోనస్

### -ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి



**అక్షరవిజేత తిరుమలాయపాలెం** వరి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్దేశించిన వరి కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని లాభపడాలని దాన్యం కొనుగోలు కేంద్ర ప్రత్యేక అధికారి సుమన్ చక్రవర్తి అన్నారు. మండల పరిధిలోని జల్లేపల్లి, జూపెడ గ్రామాల్లోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు చేస్తామని జూపెడ గ్రామంలో ఐకెపి కేంద్రం ద్వారా వడ్లు కొనుగోలు చేయబడతాయని వివరించారు. ఈ కేంద్రాలకు వడ్లు అమ్మడం ద్వారా ఒక క్వింటాకు గాను సన్న రకానికి 2320 రూపాయలు చెల్లిస్తామని, లావు రకానికి 2300 చెల్లించబడతాయని సన్న రకానికి మరో 500 రూపాయలు బోనస్ చెల్లించబడుతుందని తెలిపారు. ప్రతి వరి రైతు ప్రభుత్వం నిర్దేశించిన కేంద్రాల్లో వడ్లు విక్రయించాలని, దళారుల నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాల కృష్ణ,తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, ఏపిఎం అలివేలు మంగా, తిరుమలాయపాలెం సీఈవో శ్రీనివాసరెడ్డి, ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, శ్రీకాంత్, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు, గ్రామ పెద్దలు ఉన్నం వెంకయ్య, పోట్ల జగదీష్, దివ్యల శ్రీనివాస్, పోట్ల కిరణ్, సీసీలు, వివోఏ లో తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 14 నుండి 16 వరకు కురిసే భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**అక్షరవిజేత,భీమవరం:** బంగాళా ఖాతంలో అల్పపీ డనం ఏర్పడనున్న నేపథ్యంలో జిల్లాలో అక్టోబర్ 14,15 తేదీల్లో తేలికపాటి వర్షాలు, 16వ తేదీన భారీ వర్షాలు కురిసే అవకాశమున్న నేప థ్యంలో, జిల్లా కలెక్టర్ చదల వాడ నాగరాణి అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో జిల్లాలో వర్షాల ప్రభావానికి గురయ్యే ప్రాంతా లను గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.కాలువలు మరియు వరద నీటి మార్గాల పరిశుభ్రత మున్సిపల్ కమిషనర్లు మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పట్టణాలు, పల్లెల్లోని కాలువ లు, డ్రైనేజీ మార్గాలను వెంట నే శుభ్రం చేయించడానికి చర్య లు తీసుకోవాలని ఆదేశిం చారు.నీటి నిల్వలు, అడ్డంకు లను నివారించడం ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలు వర్షపు నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడం కాకుండా ఉండేందుకు ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని పల్లెలు మరియు పట్టణాల అధికారులకు సూచించారు. వరి పంట సంరక్షణ వ్యవసా య శాఖ అధికారులు రైతుల కు తమ పంటలను రాబోయే వర్షాల నుండి ఎలా సంరక్షించు కోవాలో సూచనలు అందించా లన్నారు. పంట నష్టాన్ని తగ్గిం చుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు అవ గాహన కల్పించాలన్నారు. డ్రైన్స్ మరియు కాలువల పర్యవేక్షణ జలవనరుల శాఖ అధికారులు డ్రైన్లు, కాలువల లో నీటి మట్టాలను నిరంతరా యంగా పర్యవేక్షించాలన్నారు. పలు చోట్ల నీటి ప్రవాహ స్థాయి లను పర్యవేక్షిస్తూ, సమయా నుకూలంగా నివేదికలు సమర్పించాలనిఆదేశించారు.అప్రమత్తంగా ఉండడంపై నిరంతరం పర్యవేక్షణ అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, జల వనరుల శాఖ అధికా రులు, జిల్లా అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించా రు.అన్ని శాఖలు సమన్వయం చేసుకుని అత్యవసర పరిస్థి తుల్లో త్వరితగతిన స్పందిం చేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు జిల్లా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



# పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేయాలి



- హుజురాబాద్ లో ప్రజా సంఘాల ఆందోళన.

**అక్షరవిజేత, కరీంనగర్ :** వరంగల్ జిల్లా దేశాయిపేట లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని నిరసిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హుజరాబాద్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు విగ్రహాలను కూల్చడం ధ్వంసం చేయడం వల్ల మహాత్ముడు చరిత్ర చెరిపి వేయలేరని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం ఎంతో పాటుపడ్డారని అన్నారు మహాత్మ విగ్రహాలను కూల్చివేస్తున్న ధ్వంసం చేస్తున్న సంఘవిద్రోహశక్తులపై కఠినమైన చట్టాలను ప్రయోగించాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చందుపట్ల జనార్ధన్ పసుల స్వామి మాదుగుల ఓదెలు ములుగు రవి ఏనారి అశోక్ తాళ్లపల్లి అమరేందర్ కోదూరి సమ్మయ్య చల్లూరి రాజు సిరికొండ సమ్మయ్య గిరవేణి శ్రీకాంత్ విడిదొడ్డిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలి

### -జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కర రావు...



**అక్షరవిజేత,భీమవరం:** సోమవారం స్థానిక కలెక్టరేటు మీకోసం సమావేశ మందిరం నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో డిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు తో పాటు జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వ రరావు, డి.ఎం సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి దరఖాస్తు లను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరా వు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)లో భాగంగా ప్రజల నుంచి వచ్చే వినతులకు పరిష్కారం చూపడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ప్రజలు అందించే వినతులను ఒకటికి రెండు సార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, తదుపరి నాణ్యమైన రీతిలో పరిష్కరించాలని సూచించారు. అవసర మైతే క్షేత్రస్థాయి పర్యటన చేసి సమస్య పూర్వాపరాలు తెలుసుకొని ఫిర్యాదుదారు సంతృప్తి చెందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పిజి ఆర్ ఎస్ (మీ కోసం) నిర్వహ ణపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని, అర్జీల పరిష్కారానికి మార్గదర్శ కాలను తప్పక పాటించాలన్నారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరల రాకుండా అధికారులు అత్యంత బాధ్యతతో చక్కని పరిష్కారం చూపాలని డిఆర్ఓ జె .ఉదయభాస్కరరావు అన్నారు.మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 114 అర్జీలు వచ్చాయి, వాటిలో కొన్ని సమస్యలు ఇలా ఉన్నాయి1) నా స్వార్జితం ఆస్తిని కుమారుడు, కోడలు ఆక్రమించుకుని దౌర్జన్యంగా తమ పేరుపై రాయాలంటూ మానసికంగా శరీరకంగా ఇబ్బందులు గురిచేస్తున్నారని అత్తిలికి చెందిన నమ్మి మహాలక్ష్మి ఫిర్యాదు చేశారు,
2) మంచినీటి చెరువుని ఆనుకొని రొయ్యల చెరువు సాగు చేయడం వలన త్రాగునీరు కలుషితమై కనీసం వాడకం నీటికి కూడా ఉపయోగము లేకుండా చెరువుకలుషితమైపోయినదని వెంటనే చర్యలు తీసుకుని మంచినీటి చెరువును కాపాడాలని ఇరగవరం మండలం పొదలాడ గ్రామం నుండి డి. భాస్కరరావు, డి.కృష్ణ కుమార్, మరియు 100 మంది గ్రామస్తులు ఫిర్యాదు చేశారు,3) తణుకు మండలం నుండి ఇంటి స్థలం కొరకు కదిరి లక్ష్మి మీకోసం లో దరఖాస్తు చేసుకున్నారు. 4) యలమంచిలి మండలం వైవి లంక గ్రామం నుండి కొప్పాడి దుర్గ వికలాంగురాలు ఇంటి స్థలం కొరకు దరఖాస్తు చేసుకున్నారు. 5) ఆకివీడు మండలం దుంపగడప గ్రామం నుండి రావిశెట్టి అన్నపూర్ణ దివ్యాంగురాలు పోలియోతో బాధపడుతున్నాను, ప్రభుత్వం ఇచ్చే 6 వేలు రూపాయలు పెన్షన్ మందులు ఖర్చులకు సరిపోవడం లేదు ప్రభుత్వం అందిస్తున్న 15 వేలు పెన్షన్ మంజూరు చేయా లని దరఖాస్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వ రరావు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ టి.శివరామ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారు లు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు ట్రిబునల్ సభ్యులు మేళం దుర్గాప్రసాదు తదిత రులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖలో బదిలీలు



### -మొగుళ్ళపల్లి లైన్మెన్ రఘుకు ఘన సన్మానం
### -బదిలీలు సహజం..చేసే వృత్తి ధర్మం గొప్పది
### -మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మారావు

**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలో వివిధ హోదాల్లో పని చేసే విద్యుత్ శాఖకు చెందిన అధికారులు బదిలీ అయ్యారు. మొగుళ్ళపల్లి మండల విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ పైసా హరీష్ ములుగు మండలానికి బదిలీ కాగా, మొగుళ్ళపల్లి టౌన్ లైన్మెన్ రఘు టేకుమట్ల మండల కేంద్రానికి బదిలీ అయ్యారు. అలాగే మండలంలోని మొట్లపల్లి లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గణపురం మండలానికి బదిలీ కాగా..మొట్లపల్లి లైన్మెన్ శ్రీనివాస్ చిట్యాల 33 కెవి ఎస్ ఎస్ కు బదిలీ అయ్యారు. కాగా ఆయన స్థానంలో మొట్లపల్లి లైన్మెన్ గా సత్యం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మొగుళ్లపల్లి టౌన్ లైన్మెన్ రఘుకు మండల కేంద్రంలోని ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న మాట్లాడారు. ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేటివి సహజమని..చేసే వృత్తిలో నిబద్ధత, ధర్మం, ప్రజలకు సేవ చేసే గుణంతోనే పేరు ప్రఖ్యాతులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు, కొడారి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**అక్షర విజేత కొండపాక** ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొండపాక మండలం రాంపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం డి. ఆర్. డి. ఓ జయదేవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నాడు.రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకుని శుద్ధి చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, కామన్ గ్రేడ్ కి 2300 నిర్ణయించినట్టు తెలిపారు. సన్న రకం వడ్లను ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయిస్తే ప్రభుత్వం నుండి 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి శివరామకృష్ణ, ఏపిఎం మగ్దూమ్ అలీ , రైతులు , గ్రామ సంఘం మహిళలు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల వినతులు




**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మార్వో మన్నే ఉషా శారద ప్రజల వినతలను స్వీకరించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని ప్రజలు తమ సమస్యలను ఎండిఓ కార్యాలయం కువిచ్చేసి మీ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసినట్లయితే త్వరితగతిన సంబంధిత అధికారులచే తగిన పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు.మండల పరిధిలోని పెద్ద గోపవరం గ్రామానికి చెందిన చింతల సీతారామయ్య తనకు రుణమాఫీ అయ్యి మరల ప్రభుత్వ ఖజానాలో జమ అయినట్లు ఆయన ఎమ్మార్వో దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మార్వో ఏమైనా లోపాలు ఉన్నాయేమో చూచి మీకు రుణమాఫీ అందే విధంగాకృషిచేసా _మన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో బి సురేందర్, ఏపిఎం వెంకటేశ్వరరావు, రాజశేఖర్, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు

# సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కు పంపిణీ



**అక్షర విజేత కొండపాక** కొండపాక మండలం వెలికట్ట గ్రామానికి చెందిన ఎర్రబోయిన నర్సింలు, కెమ్మసారం జ్యోతి కి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పి ఏ సి ఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరీ లింగారావు అందచేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం లాంటిదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు తిరుపతి, సిద్ధులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మందికి 21,500 వేల రూపాయలు జరిమానా

**అక్షర విజేత సిద్దిపేట** సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 11 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 21,500/-వేల రూపాయల జరిమాన విధించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటు పొందిన నిఖిలను అభినందించిన మాజీ సర్పంచ్.



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం పిడిసిల్ల గ్రామానికి చెందిన సరిగొమ్ముల శోభారాణి బాబు దంపతు ల రెండవ కూతు రు నికిలకు నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఎంబిబిఎస్ సీటు రామగుండంలో రావడంతో మాజీ గ్రామ సర్పంచ్ నైనా కంటి ప్రభాకర్ రెడ్డి. తల్లిదండ్రులను మరియు నిఖిలను అభినందించారు. ఆయన మాట్లాడుతూ నికిలకు సీటు రావడం పిడి సిల్ల గ్రామానికి గర్వకారణమని ఆయన అన్నారు. అభినందించిన వారిలో కట్కూరి తిరుపతిరెడ్డి. మాదం సురేష్. గంట కొండల్ రెడ్డి. కట్కూరి ఐలయ్య. దాసరి వేణు బుద్ధి రెడ్డి లింగారెడ్డి. యాంసానీ దేవేందర్. కేతిరి రాజయ్య. సరిగొమ్ముల పైడయ్య. ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన

**-మాజీ ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి మాజీ ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. సోమవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి విజయ దశమి శుభాకాంక్షలు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు కౌన్సిలర్ అనంత్ రెడ్డి, గోపాల్, మోమిన్ పేట్ మండల పార్టీ అధ్యక్షులు వెంకట్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు, యువనాయకులు సుభాన్ రెడ్డి, గిరీష్ కోటరీ, జైపాల్ రెడ్డి, షఫీ, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## సురక్షిత జీవానికి చేతుల పరిశుభ్రత

**- పరిశుభ్రమైన చేతులు ఆరోగ్య ప్రదాతలు.**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**




**అక్షరవిజేత, కరీంనగర్ :** ప్రతినిత్యం అత్యవసర అతిముఖ్య సమయాలలో తప్పనిసరిగా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని తద్వారా చేతుల అపరిశుభ్రత వల్ల వచ్చే అనేక వ్యాధులను దూరం చేసుకోగలుగుతామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు అక్టోబర్ 15 ప్రపంచ చేతుల శుభ్రత దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన బ్యానర్ ఆవిష్కరిస్తూ ప్రజలందరికీ ప్రత్యేకంగా పారిశుధ్య పనులలో నిమగ్నమయ్యే కార్మికులకు చేతుల పరిశుభ్రత విషయాన్ని చేరవేయాలని యూనిసెఫ్ ఈ దిశగా తమ వంతు ప్రయత్నం చేస్తుందని ఉద్ఘాటించారు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో పాఠశాలల్లో మహిళా సంఘాల సమావేశాల్లో చేతుల శుభ్రత - ఆరోగ్య భద్రత అంశాన్ని విస్తృత ప్రచారం చేయాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సహాయ కలెక్టర్ శిక్షణ అజయ్ యాదవ్ అధికారులు డిఆర్డిఓ శ్రీధర్ సీఈవో శ్రీనివాస్ డిపిఓ రవీందర్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ డీఈవో జనార్దన్ రావు యూనిసెఫ్ రాష్ట్ర ప్రతినిధి కాశీనాథ్ జిల్లా సమన్వయ కర్త కిషన్ స్వామి ఎస్బిఎం రమేష్ వేణు కళ్యాణి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వీరవాసరం మండలంలో పల్లె పండుగ వార్షికోత్సవాలు...



**అక్షరవిజేత,వీరవాసరం :** పశ్చిమగోదావరి జిల్లా వీరవాస రం మండలంలోని, గవర పాలెం, ఉత్తరపాలెం, నవుడూ రు, కొనితివాడ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పలు అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాల్లో సోమవారం సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు పాల్గొన్న నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమి పరిపాలించే ఐదు సంవత్సరాలలో నియోజకవ ర్గంలో నీ గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధికి అవసర మైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో జనసేన జడ్పిటిసి గుండా.జయప్రకాష్ నాయుడు, ఎంపీపీ దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

## సన్న రకం వరి సాగుపై రైతులు మక్కువ చూపాలి

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**



**అక్షరవిజేత, మానకొండూర్ :** సన్న రకం వరి సాగుపై రైతులు మక్కువ చూపాలని మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు సోమవారం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సత్యనారాయణ మాట్లాడుతూ సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ ఉందని సన్న రకం బియ్యాన్ని వాడేందుకు ప్రజలు ఇష్టపడుతున్నందున రైతులు కూడా సన్న రకం వరి సాగుపై దృష్టి సారించాలని కోరారు సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అందులో భాగంగానే సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తోందని గుర్తు చేశారు రైతులు పండించిన వరి ధాన్యం అమ్మకాల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు రైతుల డిమాండ్ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు తాలు తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని ఒకవేళ ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు .ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలకపల్లి రాజు కృష్ణబాబు నాయకులు బి రాజు జ్యోతి శ్రీధర్ కొండలరావు తిరుపతిరెడ్డి కే సంపత్ శ్రీకాంత్ సుధాకర్ రెడ్డి బి సుధాకర్ మామిడి అనిల్ డి లింగారెడ్డి పి చిరంజీవి అంకూస్ తోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మద్యం షాపుల లాటరీ ప్రక్రియ

**-175 మద్యం షాపులకు 5,627 దరఖాస్తులు దాఖలు...-ఒక్కొక్క దరఖాస్తుకు రూ.2 లక్షల చొప్పున రూ.112.54 కోట్లు దరఖాస్తు రుసుము జమ....-సోమవారం నిర్వహించిన లాటరీ ద్వారా ఎంపిక చేసిన 175 మద్యం షాపులకు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతు రూ.19.25 కోట్లు జమ...- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...!-రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీలో మద్యం షాపులు ఎంపిక ప్రక్రి యను అర్జీదారుల సమక్షంలో అత్యంత పారదర్శకంగా పూర్తి చేసాం...**

**-జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి...**



**అక్షరవిజేత,భీమవరం:** సోమవారం పెదమిరం నిర్మలా దేవి ఫంక్షన్ హాల్ నందు జిల్లాలోని 175 మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగ రాణి సమక్షంలో నిర్వహిం చడం జరిగింది. ఉదయం 8.00 గంటలకే ప్రారంభమైన లాటరీ ప్రక్రియ మధ్యాహ్నం 2.00 గంటల వరకు కొనసా గించి పూర్తి చేయడం జరిగింది. లాటరీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి టోకెన్ల ద్వారా స్వయంగా లాటరీ తీయడం జరిగింది. తొలుత భీమవరం స్టేషన్ పరిధిలోని మద్యం షాపులకు లాటరీ ప్రక్రియను ప్రారంభించి తణుకు స్టేషన్ పరిధిలోని మద్యం షాపుల లాటరీ ప్రక్రియతో ముగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ 2024-2026కు జిల్లాలో మద్యం షాపుల కేటాయింపు కోసం లాటరీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపుల కోసం మొత్తం 5,627 దరఖాస్తులు దాఖలు అయ్యాయని, ఒక్కొక్క దరఖాస్తుకు రెండు లక్షల రూపాయలు చొప్పున రూ.112.54 కోట్లు దరఖాస్తు రుసుము వసూలు అయింద న్నారు.అలాగే ఈరోజు నిర్వహించిన లాటరీ ద్వారా ఎంపిక చేసిన 175 మద్యం షాపులకు లైసెన్స్ ఫీజులో ఆరవ వంతు రూ.19.25 కోట్లు జమ అయినట్లు తెలిపారు. భీమవరం స్టేషన్ పరిధిలోని 40 దుఖాణాలకు 1,287 దరఖాస్తులు, తణుకు స్టేషన్ పరిధిలోని 33 దుఖాణాలకు 877 దరఖాస్తులు, తాడేపల్లిగూడెం స్టేషన్ పరిధిలోని 36 దుఖాణాలకు 1,224 దరఖాస్తులు, పాలకొల్లు స్టేషన్ పరిధిలోని 19 దుఖాణాలకు 873 దరఖాస్తులు, నరసాపురం స్టేషన్ పరిధిలోని 24 దుఖాణాలకు 958 దరఖాస్తులు, ఆకివీడు స్టేషన్ పరిధిలోని 23 దుకాణాలకు 408 దరఖాస్తులు అందాయ న్నారు. అత్యంత పారదర్శకం గా అర్జీదారుల సమక్షంలో లాటరీ నిర్వహించడం జరిగిందని, మొత్తం ప్రక్రియ వీడియో లైవ్ స్ట్రీమింగ్ ఇవ్వడంతోపాటు, పక్కాగా రికార్డ్ చేయడం జరిగిందని తెలిపారు.లాటరీ నిర్వహణ ప్రక్రియలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారా వు ,జిల్లా ఎక్సైజ్ సూపరింటెం డెంట్ డా. ఆర్.ఎస్ కుమారేశ్వ రన్, డిపో మేనేజర్ రంగారెడ్డి, సహాయ ఎక్సైజ్ అధికారి ప్రసాద్ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో వై.భవాని శంకరి, డి.ఎస్.పి ఆర్.జి జై సూర్య, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## టోల్ ప్లాజా వద్ద బారులు తీరిన వాహనాలు

**-వాహనదారులకు తప్పని ఇక్కట్లు**



**అక్షర విజేత కొండపాక** రాజీవ్ రహదారి పై వాహనాల రద్దీ రెండవ రోజు కొనసాగుతుంది.పండుగలకు సొంత గ్రామాలకు వచ్చిన వారు తిరిగి హైదరాబాద్ కు వెళ్తుండడంతో కొండపాక మండలం దుద్దెడ టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. వరుస సెలవులు అనంతరం తిరిగి వెళుతుండడంతో ఆదివారం సాయంత్రం నుంచి వాహనాల సంఖ్య పెద్ద సంఖ్యలో పెరుగుతూ వచ్చింది. అలాగే సోమవారం మధ్యాహ్నం వరకు భారీగా తరలిన వాహనాలు మధ్యాహ్నం కొంత సమయం అంతంతమాత్రంగా వెళ్లాయి. మళ్ళీ సాయంత్రం వాహనాల రద్దీ బాగా పెరిగింది. సుమారు కిలోమీటర్ మేరా వాహనాలు నిలిచిపోయాయి. టోల్ ప్లాజా సిబ్బంది ఎప్పటికప్పుడు వాహనాలను పంపిస్తున్నప్పటికీ రద్దీ పెరుగుతూ వచ్చింది. సాధారణ కౌంటర్ల కంటే మరో రెండు కౌంటర్లను పెంచి వాహనాలు పంపిస్తున్నారు.

## రంగారెడ్డి జిల్లా గ్రంధాల చైర్మన్ ప్రమాణస్వీకార నికి మంత్రులు ఎమ్మెల్యేలు హాజరు కావాలి : చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**అక్షర విజేత షాబాద్** ఈనెల 16వ తేదీన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావాలని రంగారెడ్డి జిల్లా గ్రంధాల యా చైర్మన్గా ఎన్నుకోబడిన మధుసూదన్ రెడ్డి తెలిపారు సోమవారం ఆయన మంత్రులను ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను ప్రత్యేకంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ వెంకటరెడ్డి వసంతం తదితరులు ఉన్నారు

# పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ పై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

**-జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు.**

**-జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి పోలింగ్ కేంద్రాల హేతుబద్దీకరణ, మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం లో 01 పోలింగ్ కేంద్రం, హుజూర్ నగర్ నియోజకవర్గం లో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలమెరకు ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు.

89-హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బాతండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు, చింతలపాలెం మండలం వజీనేపల్లి లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు, గరిడేపల్లి మండలం లో చిన్న గారకుంట తండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయటం కోరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతూందనిద తెలిపారు.

90-కోదాడ అసెంబ్లీ నియోజకవర్గం లో గతం లో ఉన్న 296 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి నూతన, మార్పులు చేర్పులు జరగలేదని అన్నారు.

91- సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో ఉన్న 271 పోలింగ్ కేంద్రాలలో నాలుగు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు కోరకు అలాగే 2 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు కొరకు ప్రపోజల్ పంపడంజరిందన్నారు.

96-తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా మద్దిరాల మండలం గుట్టకాని తండా లో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు కొరకు, ఒక పోలింగ్ కేంద్రం లోకేషన్ మార్పు చేయటం కొరకు ప్రతిపాదనలు పంపడంజరిగిందన్నారు.

1 జనవరి 2025 నాటికీ 18 ఏండ్లు వయస్సు నిండే వారు నూతన ఓటు కి దరఖాస్తు చేసుకునేవిధంగా అవగాహన కల్పించాలని అధికారులకు, రాజకీయ పార్టీ ప్రతినిధులకి అదనపు కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ లు శ్రీనివాస్ లు,వేణు మాధవ్,ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు,సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి,కోదాడ తహసీల్దార్ వాజీద్, హుజూర్ నగర్ తహసీల్దార్ నాగేందర్ , తుంగతుర్తి తహసీల్దార్ దయానందం ,
కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి ఆర్ ఎస్ ప్రతినిధి సత్యనారాయణ, బి జే పి నుండి హబీద్, బి ఎస్ పి నుండి స్టాలిన్, వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, ఎలక్షన్ డి టి వేణు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కే కొండాపురం గ్రామంలో లక్ష్మీ దేవర కోర్రాజుల పాండవుల జాతర

**-జాతరలో నియోజకవర్గ ఇన్చార్జి పూజారి, లక్ష్మీనారాయణ**



అక్షర విజేత వెంకటాపురం(నూగురు ). ములుగు జిల్లా వెంకటాపురం మండలం కే కొండాపురం గ్రామం నందు గతరెండు రోజులుగా లక్ష్మీ దేవర కోర్రాజుల పాండవుల జాతర గ్రామం నందులి నాయకపోడు కులస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో తమ కులదైవాల జాతర జరుపుకుంటున్నారు .తమ కుల దైవాలైనా దేవతలను మండలంలోని పలు గ్రామాల నాయకపోడుకులస్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. పూర్వం నుండి ఈ గ్రామంలో లక్ష్మి దేవర, కోర్రాజుల పాండవుల గుడారం కలదు. ఇందు ప్రతి సంవత్సరం రెండు రోజుల పాటు జాతర నిర్వహిస్తరు. దసరా పండుగ రోజున పూజలు నిర్వహించి, పండగ రోజు తెల్లవారు రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ,ఆదివాసీ నాయకుడు దెబ్బ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి పూజారి లక్ష్మీనారాయణ నాయకపోడ్, ములుగు జిల్లా నాయకపోడు దెబ్బ ఇన్చార్జి గుర్రం రామారావు నాయకపోడు మరియు వెంకటాపురం మండలం ఇంచార్జి పోలం శ్రీను నాయక పోడ్, వెంకటాపురం మండల నాయకపోడుదెబ్బ నాయకులు బానారి శ్రీను నాయకపోడు, బానారి సమ్మయ్య నాయక్ పోడ్, బానారి అరుణ నాయక పోడులు పాల్గొన్నారు. గుడారం గుడారం వడ్డే: బానారి నరసయ్య నాయక పోడు ఆధ్వర్యంలో ఈ జాతర కార్యక్రమం జరిగింది .వడ్డే మాట్లాడుతూ ఆనాధికాలం నుండి మా కుల దైవాలు అయిన లక్ష్మీ దేవర ,పంచపాండవులు గుడారంను నిర్మించుకొని ప్రతి సంవత్సరం జాతర జరుపుకుంటున్నామని, మాకుల ఆచార సంప్రదాయాలను పాటి స్థూ,భావితరాలకు అందిస్తామని తెలియజేశారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట అభయ హస్తం

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.**



అక్షరవిజేత, మానకొండూర్ ప్రభుత్వం రైతుల పాలిట అభయ హస్తమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు సోమవారం బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తోటపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ రైతే రాజు అనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్నరకపు వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇచ్చి ఆదుకుంటున్నాడని అన్నారు గత ప్రభుత్వం తాలూ తరుగు పేర్లతో మోసం చేశాయని అన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కోరారు పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ లబ్ధి పొందాలని సూచించారు ప్రభుత్వం సూచించిన ధరకు కొని రైతులు నాలుగైదు రోజుల్లో డబ్బులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు రైతులు మునుముందు కూడా సన్నరకపు ధాన్యాన్ని పండించాలని కోరారు రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు
ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు మండల పార్టీ అధ్యక్షులు పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి సూర్యాపేట పట్టణంలోని స్థానిక 23 వ వార్డుకు చెందిన స్వతంత్ర సమరయోధులు కీర్తిశేషులు బొల్లెద్దు వెంకట్ రాములు సతీమణి బొల్లెద్దు తిరుపతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి గృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ



అక్షర విజేత కొండపాక కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో సోమవారం సాయంత్రం శ్రీవీజయదుర్గామాత చారిటబుల్ ట్రస్ట్ పక్షాన వస్త్రాలను ట్రస్ట్ అధ్యక్షులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో అందజేశారు. శుచి, శుభ్రత కోసం తమ ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయమన్నారు.

కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మ,ట్రస్ట్ సభ్యులు గట్టు విఠల్, నరసింహా రెడ్డి, మర్యాల రవీందర్, చీకోటి రాజేంద్రప్రసాద్, బాలరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ దర్శిని



అక్షరవిజేత,తణుకు: తణుకు నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటికి సత్వర పరిష్కారాలు చూపించే విధంగా, గ్రామాలలో నెలకొన్న టువంటి ఆర్థికపరమైన సమస్యలకు ప్రణాళికలు రూపొందించుట కొరకు, ప్రజల సంక్షేమ పథకాలు అమలు తీరు లాంటి అనేక అంశాలను గమనించేందుకు నేటి నుంచి " గ్రామ దర్శని " కార్యక్రమం తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా ఈరోజు అత్తిలి మండలం.కె సముద్రపు గట్టు గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి వెళ్లి వారి యొక్క సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకొని అధికారులతో వాటి పరిష్కా రాలు చూపే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ కార్య క్రమంలో చుక్కా.సాయిబాబు మాజీ జెడ్పిటిసి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ నరహరి పద్మా వెంకట్ రెడ్డి.



అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నరహరి పద్మా వెంకట్ రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మను మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందించారు.

# పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకున్న వాహనాల పై స్పెషల్ డ్రైవ్



**అక్షర విజేత సిద్దిపేట** ప్రభుత్వ అనుమతి సొంత వాహనాలకు పోలీస్ సైరన్ బిగించవద్దు. అనుమతి లేకుండా సైరన్ బిగించిన వాహన యజమానులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.

ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా వారి యొక్క సొంత వాహనాలకు పోలీస్ సైరన్ ఏర్పాటు చేసుకుని వాహనాలు నడుపుతున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. సోమవారం రోజు జిల్లాలోని పోలీస్ అధికారులు సిబ్బంది అట్టి వాహనాలను గుర్తించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ లో పోలీస్ సైరన్ (22) తీసివేయడం జరిగింది. ఇంకా కొన్ని వాహనాలకు ఉన్నట్లు సమాచారం ఉంది సంబంధిత వాహన యజమానులు పోలీస్ సైరన్ తీసివేయాలని సూచించారు.

లేనియెడల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ సైరన్ను వారి యొక్క స్వలాభం కోసం వాడుకొని దుర్వినియోగం చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. పోలీస్ సైరన్ పోలీస్ డిపార్ట్మెంట్ వాహనాలకు, మరియు ఎమర్జెన్సీ అంబులెన్స్ కు కొంతమంది స్థానిక ఎమ్మెల్యే, యంపి, వీఐపీ, వీఐపీలకు మాత్రమే ఉంటుందని తెలిపారు. సామాన్య ప్రజా ప్రతినిధి కూడా పోలీస్ సైరన్ బిగించుకొని వారి ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

సిద్దిపేట జిల్లాలో కార్ డెక్కర్ షాపు యజమానులకు హెచ్చరిక ఎవరైనా వచ్చి పోలీస్ సైరన్ బిగించమని చెబితే బిగించవద్దని తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అలా బిగించిన షాపు యజమానిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు ప్రెస్ మరియు పోలీస్ అని ముందు వెనకాల రాసుకుని జిల్లాలో తిరుగుతున్నారు వాటిపై కూడా త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి. వాహనాలను క్షున్యంగా పరిశీలించి. నిజమైన ప్రెస్ వాళ్ళు ఎంతమంది ఉన్నారు. ఉంటే వారికి ఐడెంటి కార్డు మరియు అక్రిడేషన్ కార్డు ఉందా లేదా మరియు పోలీస్ అయితే పోలీస్ ఐడెంటి కార్డు ఉందా లేదా పూర్తి వివరాలు కనుక్కొని ఎలాంటి కార్డ్స్ లేని వారి వాహనాలను స్టిక్కర్ తీసివేయడం జరుగుతుందన్నారు.

ఒకసారి తీసివేసిన తర్వాత మళ్లీ స్టిక్కర్ పెట్టుకుని తిరుగుతున్నట్లు మా దృష్టికి వస్తే వారిపై వారి వాహనాలను సీజ్ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, గజ్వేల్ అదనపు ఇన్స్పెక్టర్ ముత్యంరాజు, కొమరవెల్లి ఎస్ఐ రాజు, కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, మరియు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకే రాష్ట్రం ఒకే కార్డుతో ఎన్నో బహుళ ప్రయోజనాలు

**-ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ తో ఎన్నో లాభాలు**

**-వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం**



**అక్షర విజేత వర్ధన్నపేట** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ అందించే పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట మండలం యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం. అన్నారు ప్రజల సంక్షేమం కోసం వన్ స్టేట్ వన్ కార్డ్ పేరుతో ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పథకాన్ని ప్రారంభించారని కుల్ల యాకాంతం తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒక్క కార్డుతోనే రాష్ట్ర ప్రభుత్వం అందించే పథకాలు అందాలన్న ఉద్దేశంతో ఫ్యామిలీ డిజిటల్ కార్డులను తీసుకొచ్చిందని, సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కాన్సెప్ట్ తోనే ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ప్రతి పేదవాడికి కార్డు అందించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ఉందన్నారు. సంక్షేమ పథకాలు అమలుకు డిజిటల్ కార్డులు అవసరమని దాని ఉపయోగాలు కుల్ల యాకాంతం వివరించారు. రేషన్ సరుకులు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, రైతుబంధు, రైతు బీమా, లకు ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్డు కుటుంబానికి రక్షణ కవచంలా పనిచేస్తుందని చెప్పారు. కొత్తగా పెళ్లయిన వారు, మరియు, మృతి చెందిన వారి, వివరాలు కార్డులో సులభంగా అప్డేట్ చేయవచ్చు అని అన్నారు. గ్రామాల నుండి ఉపాధి కోసం పట్టణాలు హైదరాబాద్ వంటి నగరాలకు వచ్చిన పేదలు తాము ఉన్న ప్రాంతంలోనే రేషన్ తీసుకుని మెసులుబాటు ఈ కార్డు ద్వారా కలుగుతుంది అన్నారు. ఈ డిజిటల్ కార్డు వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని కుల్ల యాకాంతం అన్నారు.

# ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



**అక్షర విజేత సిద్దిపేట** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జీదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జీ పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 29 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ , డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.**



**అక్షరవిజేత, మానకొండూర్ :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు సోమవారం శంకరపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గాజుల నందన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే సత్యనారాయణ బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఆయన జ్ఞాపకాలను స్మరించడంతో ఆయన ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు క్రికెట్ పోటీల ద్వారా యువకుల



మధ్య ఐక్యత పోటీతత్వంతో పాటు ఉత్సాహం కలుగుతుందని అన్నారు ఈ టోర్నమెంట్లో పాల్గొన్న గ్రామీణ జిల్లా రాష్ట్ర దేశ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాజుల నందన్ తండ్రి శ్రీనివాస్ పలువురు కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బిడ్డకు ఎంబిబిఎస్ సిటు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్



**అక్షరవిజేత, దేవరకొండ** దేవరకొండ మండలం మైనంపల్లి బండమీద తండాకు చెందిన రైతు కూలీ బిడ్డ సభవత్ అఖిల ఎంబీబీఎస్ సిటు సాదించినదుకు క్యాంప్ కార్యాలయం నందు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అఖిలను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో దేవరకొండ మున్సిపాలిటీ చైర్మన్ అలంపల్లి నర్సింహ. పీసీసీ పార్లమెంట్ ఇంచార్జి సిరాజ్ ఖాన్ నగర కాంగ్రెస్ అద్యక్షుడు యూనిస్. మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు. సిత్య నాయక్. యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్. యువజన కాంగ్రెస్ నేతలు కుమార్ నాయక్. శివ. గణ్య. మకట్ లాల్. శివ తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు పోలీస్ శాఖ ఆర్థిక సహాయం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి** కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ASI గా విధులు నిర్వహిస్తున్న గులాం మక్స్ ద్ ఉదయం గుండెపోటుతో మరణించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు స్థానిక డీఎస్పీ రామానుజన్ జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి మక్స్ ద్ అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయం కింద రూ. 20వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

# ఎస్పిఎం యాజమాన్యంపై సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
సిర్పూర్ పేపర్ మిల్ యాజమాన్యం మొండి వైఖరితో లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వారు మాట్లాడుతూ.. తమ న్యాయ బద్ధమైన సమస్యల పరిష్కారానికి యాజమాన్యం అంగీకరించడం లేదన్నారు. తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని సబ్ కలెక్టర్ను కోరారు. సానుకూలంగా స్పందించిన సబ్ కలెక్టర్ యాజమాన్యంతో చర్చించి సమస్యలు పరిష్కరించాలని కృషి చేస్తా అని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# చేనేత వృత్తులు కాపాడుకోవాలి

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**
కాగజ్ నగర్ పట్టణంలోని పద్మశాలీ భవన్లో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దసరాకు అలయ్ బలయ్ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత వృత్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత వృత్తులవారి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. అనంతరం DSC లో ఉద్యోగం సాధించిన 16మంది పద్మశాలీలను సన్మానించారు.



# మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన జనసేన పార్టీ గోపాలపురం ఇన్చార్జి



**అక్షర విజేత, గోపాలపురం** రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక సినిమాఆటోగ్రఫీ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ని సోమవారం రాజమండ్రిలో కలిసి..గోదావరి జిల్లాల మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడు 1879 రంప విప్లవ తిరుగుబాటు నాయకుడు అల్లూరి సీతారామరాజు కంటే ముందే ఐదు రాష్ట్రాలలో స్వాతంత్ర సమరోద్యమాన్ని మొదలుపెట్టిన ద్వారబంధాల చంద్రయ్య & పుస్తకాన్ని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కి ఈరోజు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గోపాలపురం ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు రాజమహేంద్రవరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనాలు అదేవిధంగా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నడిపించే వ్యక్తి దేశిరెడ్డి బలరాం నాయుడు , ద్వారబంధాల చంద్రయ్య జాతీయ యువజన సంఘం ఉపాధ్యక్షులు మధు అనిశెట్టి ద్వారకాతిరుమల జనసేన పార్టీ నాయకులు కరగల్ల శ్రీను గారు, చిలుకూరి ఫణి మంత్రికి ద్వార బంధాల చంద్రయ్య పుస్తకాన్ని అదేవిధంగా ద్వారబంధాలు చంద్రయ్య జీవితచరిత్రను రాష్ట్రవ్యాప్తంగా తెలిసే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాలైన జంగారెడ్డిగూడెం గోపాలపురం పోలవరం కుక్కునూరు ఏలూరుపాడు భద్రాచలం బురదకోట గోదావరి పరిసర ప్రాంతాలలో ద్వారబంధాల చంద్రయ్య గారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని వార బంధాల చంద్రయ్య గిరిజన ప్రజల కోసం స్వాతంత్ర ఉద్యమాన్ని అల్లూరి సీతారామరాజు కంటే 50 సంవత్సరాల ముందే ఏవిధంగా మొదలుపెట్టారు ఆయన స్వతంత్ర ఉద్యమంలోని ముఖ్యమైన ఘట్టాలను అందరికీ తెలిసే విధంగా ఆయన ఘనతను చాటి చెప్పాలని ద్వారబంధాల చంద్రయ్య కి వనాన్ని ఏర్పాటు చేయాలని వినపట్టి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు దుర్గేష్ ఈ విషయాన్ని రాబోయే క్యాబినెట్ సమావేశాల్లో మంత్రివర్గం దృష్టికి తీసుకువెళ్లి ఆయన జీవిత చరిత్రను తొమ్మిదో తరగతి పాఠ్యాంశాలలో చేర్చేలా చర్యలు తీసుకుంటానని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

# జక్కాపూర్ గ్రామంలో ప్రజాప్రతినిధులతో శాంతి సమావేశం



**అక్షర విజేత సిద్దిపేట** భిన్నత్వంలో ఏకత్వంలో అందరూ కలసి కలసిమెలసి ఉండాలి. గ్రామంలో ఐక్యమత్యం గా ఉంటే గ్రామ అభివృద్ధికి బాగా తోడ్పాటు నిస్తుంది. కుల మతాలతో కాదు అభివృద్ధితో పోటీపడాలి. ఈ సందర్భంగా సిద్దిపేట ఏసిపి మధు, మాట్లాడుతూ జాతి మతం కులం వర్గం అనే బేధాలు లేకుండా అందరూ కలిసిమెలిసిగా ఉండడం చాలా ముఖ్యమని తెలిపారు

గ్రామంలో చిన్న చిన్న సంఘటన జరిగినప్పుడు అందరూ కలసి ఐక్యమత్యంగా ఉంటూసమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఎవరో చెప్పుడు మాటలువిని ఐక్యమత్యాన్ని చెడగొట్ట వద్దని తెలిపారు. ప్రతి సమస్యకు పరిష్కారం తప్పకుండా ఉంటుందన్నారు. అనుకోకుండా అకస్మాత్తుగా ఏదైనా సంఘటన జరిగితే మత పెద్దలు కుల పెద్దలు ముందుకు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా పలు చర్యలు చేపట్టాలని సూచించారు. మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని సూచించారు.

ఈ మధ్యకాలంలో ఏ చిన్న సంఘటన జరిగినా చాలామంది సోషల్ మీడియాల ద్వారా వైరల్ చేయడం జరుగుతుంది, అలాంటి పరిణామాలు సమాజానికి మంచిది కాదని సూచించారు. అన్ని మతాలను కులాలను గౌరవించుకుంటూ సమాజంలో ముందుకు వెళ్లడం చాలా ముఖ్యమని తెలిపారు. యువతతో తల్లిదండ్రులు పెద్దలు కమ్యూనికేషన్ సత్సబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. యువత ఉన్నతనమైన ఆలోచన పెంచుకోవాలి ఆవేశాన్ని తుంచాలని తెలిపారు. మైండ్ సెట్ మంచిగా ఉంటే మంచి ఆలోచనలు వస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ అభివృద్ధి సంక్షేమం గురించి పాటుపడాలన్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే మంచిని స్వీకరించాలని చెడును త్రంచివేయాలని తెలిపారు.

సోషల్ మీడియా యువత భావజాలాలకు అనుకూలంగా తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో మతాలకు కులాలను రెచ్చగొట్టే విధంగా ఇతర మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎవరైనా పోస్టులు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అట్లాంటివి కుల పెద్దలైన మీ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఏ సమస్య ఉన్న డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, చిన్నకోడూర్ ఎస్ఐ బాలకృష్ణ, రాజగోపాలపేట ఎస్ఐ ఆసిఫ్, గ్రామ పెద్దలు ప్రజలు ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల పెద్దలు నాయకులు తదితరులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

**-మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేయాలి**

**-గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి** ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని 15 రోజులలో అన్ని కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.

జిల్లా లో ప్రత్తి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని అన్ని మిల్లులకి సూచనలు ఇవ్వటం జరిగిందని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి అధికారులు చూడాలని తెలిపారు. జిల్లా లో ఎక్కువ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ ఆదేశించారు. తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక వసతులు, టార్పలీన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డి ఆర్ డి ఎ పిడి కి సూచించారు.

మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు కొనుగోలు కేంద్రాలకి సంబందించి క్షేత్ర స్థాయి లో పర్యటన లు చేస్తూ మండల స్థాయి బృందాలతో కలిసి ఎక్కడ ఏర్పాటు చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసి నివేదికలు అందించాలని తెలిపారు.

అలాగే ప్రత్యేక అధికారులు మండలాలలో, గ్రామాలలో వారం లో రెండు రోజులు పర్యటనలు చేస్తూ అభివృద్ధి పనులు,శానిటేషన్, హెల్త్,పాఠశాలలు కి సంబందించిన పనులపై నివేదికలు అందించాలని తెలిపారు.

ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ లు ఏర్పాటు చేయుటకు జి ఓ విడుదల చేసిందని గ్రామాలలో, మున్సిపాల్టీ లలో త్వరగా ఏర్పాటు చేయాలని అధికారులకి సూచించారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్ట్ కింద నియోజకవర్గానికి ఒక్క గ్రామం, ఒక్క వార్డు సర్వే పూర్తి చేసి ఆన్లైన్ లో వివరాలు నమోదు చేయటం జరుగుతుందని మిగిలిన గ్రామాలలో కూడా త్వరలో సర్వే జరుగుతుంది కాబట్టి అధికారులు జిల్లా మొత్తానికి సర్వే కి సంబంధించి ప్రణాళికలు యుద్ధప్రతిపాదికన సిద్ధం చేయాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేస్తూ పరిష్కరించాలని అన్నారు.

తహసీల్దార్ లు అందరు ఎస్ ఎస్ ఆర్, స్పెషల్ క్యాంపెనింగ్ డే స్ నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు.

దసరా పండుగ సెలవులు పూర్తి అయి మరల రెసిడెన్సియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ప్రారంభం అవుతాయి కాబట్టి జిల్లా సంక్షేమ అధికారులు పరిశీలించి రెసిడెన్సీ యల్ పాఠశాలలు, వసతి గృహాలు ప్రారంబానికి సిద్ధం చేయాలని తెలిపారు.

నేటి ప్రజావాణి లో భూ సమస్య లకి సంబదించి 9 ధరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి 6,డి ఆర్ డి ఎ కి 3 ధరఖాస్తులు, వ్యవసాయ శాఖ కి 3 ధరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ కి 2 ధరఖాస్తులు,ఇతర శాఖలకి సంబంధించి 9 ధరఖాస్తులు, మొత్తం 32 ధరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,డియంహెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఎఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేవి రాడార్ కేంద్రం కు శంకుస్థాపన

**-హాజరుకానున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**-ఏరియల్ సర్వే నిర్వహించిన నావికాదళ అధికారులు**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** దామగుండం అటవీ ప్రాంతంలో వీఎల్ఎఫ్ ( వెరీ లో ఫ్రీక్వెన్సీ ) స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కేంద్ర నావికాదళ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు. వికారాబాద్ సమీపలోని దామగుండం ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు మంగళవారం నేవి రాడర్ కేంద్రంకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ముందుగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ భద్రత, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ బృందాలతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, నావికాదళ అధికారులు సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. శంకుస్థాపన చేపట్టే కార్య స్థలాన్ని, వికారాబాద్ కలెక్టరేట్లోని హెలిప్యాడ్ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పకడ్బందీగా నిర్వహించాలి

**– అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**అక్షరవిజేత, కరీంనగర్ :** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సంక్షిప్త సవరణ పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు

సోమవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయ్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఖ్య ఎక్కువ అనుగుణంగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు నూతన ఓటరు నమోదు సవరణ తొలగింపుల ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా స్పష్టంగా చేపట్టాలని తెలిపారు

ఈ సమావేశంలో ఆర్డీఓ మహేశ్వర్ మదుపు మోహన్ చారి కాంగ్రెస్ సత్తినేని శ్రీనివాస్ బీఆర్ఎస్ నాంపల్లి శ్రీనివాస్ బీజెపీ వాసుదేవరెడ్డి సీపీఐఎం కళ్యాణపు ఆగయ్య టీడీపీ సిరిసిల్ల అంజయ్య బీఎస్పీ పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com